6న బుక్కరాయసముద్రంకు గవర్నర్ రాక

ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి జనవరి 6వ తేదీన రానున్నారు. గ్రామపంచాయతీలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో గవర్నర్ పాల్గొననున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. బుక్కరాయసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం కోసం ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు. గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ప్రభాకర్ రావు, తహశీల్దార్ హరికుమార్, ఎంపీడీవో తేజోష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ఆగ్రహజ్వాలలు..!

సమ్మె 11 DAY

శింగనమల చెరువులో దిగి జలదీక్ష ద్వారా నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

సమ్మె సందర్భంగా గుంతకల్లులో రాస్తారోకో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె రోజురోజుకు మరింత ఉధృతం అవుతోంది. అంగన్‌వాడీలు సమ్మె శుక్రవారానికి 11వ రోజుకు చేరుకుంది. సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం అనుసరిస్తున్న మొండివైఖరిపై ఆగ్రహజ్వాలను వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ రాస్తారోకోలు చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై బైటాయించి నిరసనలు తెలిపారు. పోలీసులు వీరిని అడ్డుకోవడానికి ప్రయత్నించినా అంగన్‌వాడీలు ప్రతిఘటించారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత దుర్మార్గం అంటూ అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వార్త 6లో

ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసన హోరు

సమ్మె 3 DAY

అనంతపురంలో మూతికి నల్లరిబ్బన్ కట్టుకుని నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం 3వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ మొండి వైఖరిపై ఎస్ఎస్ఎ ఉద్యోగులు నిరసన హోరు కొనసాగించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ వద్ద దీక్షా శిబిరంలో ఎస్ఎస్ఎ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలపారు. వీరికి పలు పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎ ఉద్యోగులు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయకుంటే నమ్మించి మోసం చేయడమే అవుతుందన్నారు.

వార్త 6లో

ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

బిజెపికి రోజులు దగ్గరపడ్డాయ్..!

పార్లమెంట్‌లో ఎంపీల సస్పెన్షన్ దుర్మార్గం - సిపిఎం ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నిరసన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

దేశంలో రాజ్యాంగ ఉల్లంఘటనలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ పార్లమెంట్‌లో ఎంపీలను సస్పెండ్ చేయడం, సభాహక్కులను కాల రాయడాన్ని నిరసిస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్‌టిసి బస్టాండ్ కూడలిలో శుక్రవారం ఉదయం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందన్నారు. పార్లమెంట్ చరిత్రలోనే అసాధారణమైన రీతిలో ప్రతిపక్ష పార్టీల ఎంపీలను మూకుమ్మడిగా సస్పెండ్ చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసి ప్రతిపక్షాల గొంతు నొక్కిన ఘనత మోదీ ప్రభుత్వానికికే దక్కిందన్నారు. బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే మేధావులు, మీడియా సంస్థలు, కళాకారులుపై దాడులు నిత్యకృత్యం అయ్యాయని మండిపడ్డారు. అప్రజాస్వామిక పాలన సాగిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముస్కిన్, వలీ, ప్రకాష్, ఎన్టీఆర్.శీనా, ఇర్ఫాన్, లక్ష్మినారాయణ, ఎర్రిస్వామి, శివ, ఆది, గఫూర్, బాలకృష్ణ, నాగరాజు, ఫక్రు, ఇస్మాయిల్, వన్నూరప్ప పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే ఉన్నం

చీరలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉన్నం

ప్రజాశక్తి-కుందుర్పి

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా శుక్రవారం ఆయన తెలుగుతమ్ముళ్లతో కలిసి మండల పరిధిలోని బసాపురం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్, మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఉన్నం వరలక్ష్మి చీర, గాజులు, పసుపు, కుంకుమ అందజేశారు. ఉన్నం మాట్లాడుతూ వైసిపి పాలనలో అభివృద్ధి కనుమరుగైందన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, రాఘవేంద్రబాబు, చిత్రలింగ, తిప్పేస్వామి, రామ్మూర్తినాయుడు, తాయిర్ బాషా, శ్రీనివాసులు, అల్లాపురం ఈరన్న, రాధాకృష్ణ, ప్రసాద్, సజ్జల నాగేంద్ర, నారాయణ స్వామి, వీరాంజి, రామకృష్ణ, పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో ఆధునిక స్టడీ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఆధునిక స్టడీ హాల్ విభాగాన్ని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరజమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమాతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజమ్మ మాట్లాడుతూ స్టడీహాల్ విద్యార్థులు, పోటీ పరీక్షలకు చదివే అభ్యర్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంద న్నారు. స్టడీ మెటిరియల్ అందుబాటులో పెట్టడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ సంస్థ మాజీ ఛైర్మన్ ఎల్ఎం.మోహన్ రెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి ఎల్ఎం.విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ లైబ్రేరియన్ సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు.

మళ్లీ కోవిడ్ భయం



◆ అప్రమత్తమవుతున్న యంత్రాంగం ◆ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిపై దృష్టి

కోవిడ్ మహమ్మారి మరోమారు భయపెట్టేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో నాలుగు కేసులు నమోదయిన నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తమవుతోంది. జిల్లాలోనూ అధికార యంత్రాంగం అప్రమత్తమవుతోంది. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చే వారిపై దృష్టి సారిస్తున్నారు. ప్రధానమైన ఆసుపత్రుల్లో ఇప్పటికే కోవిడ్ చికిత్సకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇక ప్రాథమిక చికిత్స కేంద్రాలకు ర్యాపిడ్ టెస్టులకు అవసరమైన పరికరాలు ఏర్పాటుకు ప్రయత్నాలు సాగుతున్నాయి.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కోవిడ్ మొదటి, రెండు దశల్లో అనంతపురం జిల్లాలో పెద్దఎత్తున వ్యాప్తి చెందింది. రాష్ట్రంలోనే అత్యధిక కేసులు ఇక్కడ నమోదయ్యాయి. పెద్ద సంఖ్యలోనే మరణాలు సంభవించాయి. వెయ్యి మందికిపైగా కోవిడ్‌లో మృతి చెందారు. ఆ తరువాత క్రమంగా కోవిడ్ తగ్గుతూ నియంత్రణలోకి వచ్చింది. ప్రజలు ఈ పాత జ్ఞాపకాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతూ వచ్చారు. కోవిడ్ లేదనుకుని సాధారణ స్థితికి వస్తున్న సమయంలో మరోమారు కేసులు పెరుగుతున్నాయన్న సమాచారం అందటంతో అందరిలోనూ ఆందోళన నెలకొంది. దీంతో అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేస్తోంది. జిల్లా ప్రధాన ఆసుపత్రుల్లో ఇప్పటికే ర్యాపిడ్ టెస్టింగ్ పరికరాలు ఏర్పాటు చేసియున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇంకా చేరలేదు. త్వరలోనే అక్కడ కూడా వీటి ఏర్పాట్లు చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు.

అమ్మో కోవిడ్...

కోవిడ్ అంటనే జనాల్లో వణుకు పుడుతుంది. రోగాల బారినపడి ఎవరి ప్రాణాలకు ముప్పు ఉందోన్న భయం ఒకవైపు ఉండగా... లాక్‌డౌన్ భయాలు మరోవైపు వెంటాడుతున్నాయి. ఎందుకంటే 2020 సంవత్సరంలో మార్చి నెలలోనే కోవిడ్ మొదలవడంతో లాక్‌డౌన్ విధించారు. ఆ తరువాత ఏప్రిల్ నుంచి జిల్లాలో కేసులు నమోదవడం ప్రారంభమైంది. మొదట్లో హిందూపురంలో తొలి కేసు నమోదయింది. ఆ తరువాత క్రమక్రమంగా విస్తరించి ఉమ్మడి అనంతపురం జిల్లాలో తారా స్థాయికి కేసుల తీవ్ర వెళ్లింది. ఒకానొక దశలో ఆసుపత్రుల్లో పడకలు కూడా లభించని పరిస్థితి నెలకొంది. ఆ తరువాత 2021 ఆఖరు నాటికి రెండో దశ కూడా నియంత్రణలోకి వచ్చి కేసులు సాధారణ స్థితికి వచ్చాయి. ఆ తరువాత నుంచి నియంత్రణలో ఉన్నాయి. కేసులు కూడా నమోదవకపోవడంతో ఇంక కోవిడ్ లేదనుకుని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు మరోమారు కేసులు నమోదవుతున్నాయన్న భయం అందరినీ వెంటాడుతోంది. లాక్‌డౌన్, కోవిడ్ మహమ్మారి భయాలు అందరినీ వెంటాడుతున్నాయి.

పుట్లూరులో ఆడుదాం ఆంధ్రపై నిర్వహణపై సూచనలు ఇస్తున్న ఓబుళమ్మ

'ఆడుదాం ఆంధ్ర'పై సమీక్ష సమావేశం

నార్పల : ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలపై శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ దివాకర్, ఎంఇఒలు కృష్ణయ్య, నారపరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యం వెలికి తీయడం కోసమే ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్ర' నిర్వహిస్తోందన్నారు. ప్రణాళికాబద్ధంగా పోటీలు నిర్వహించే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులదే అన్నారు. సమావేశంలో ఎఒ చెన్న వీర స్వామి, వెలుగు సీసీలు రామకృష్ణ, పుల్లారెడ్డి, పప్పూరు వైద్యురాలు హాజీర, సిహెచ్ఓ బాలాజీ, సూపర్వైజర్ శ్రీరాములు, సర్పంచులు రాంభూపాల్‌రెడ్డి, పుల్లారెడ్డి, రమణకుమారి, రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మీదేవి, వరలక్ష్మి, సూర్యకళ, మల్లికార్జున, వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవికుమార్, నసీమా, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'ఆడుదాం ఆంధ్ర'పై సమావేశం నిర్వహించారు. డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఓబుళమ్మ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల్లో గౌరవ ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలన్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎంపిడిఒ యోగానందరెడ్డి మాట్లాడుతూ పుట్లూరు, కడవకల్లు, మడ్డిపల్లి, శనగలగూడూరులో క్రీడా మైదానాలను ఎంపిక చేశామన్నారు.

కదిరిదేవరపల్లి రైలు పాక్షిక రద్దు

రాయదుర్గం: తిరుపతి– కదిరిదేవరపల్లి నడుమ ప్రయాణించే రైలు(07589/07590)ను జనవరి 1 నుంచి 31వ తేదీ వరకూ పాక్షికంగా రద్దు చేసినట్లు నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్(సిపిఆర్ఒ) డాక్టర్ మంజునాథ్ కనమడి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైలు మార్గం మరమ్మతుల కారణంగా ఈ రైలు గుంతకల్లు నుంచి తిరుపతి మధ్య మాత్రమే ప్రయాణిస్తుందన్నారు.

23 నుంచి బెంగళూరు-హొస్పేట రైలుకు అదనపు స్లీపర్ కోచ్

బెంగళూరు–హొస్పేట రైలు(06243)ను ఈ నెల 23, 24 తేదీల్లో బెంగళూరు నుంచి కాకుండా యశ్వంత్‌పూర్ నుంచి బయల్దేరుతుందని సిపిఆర్ఒ డాక్టర్ మంజునాథ్ కనమడి ఓ ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్, నూతన ఆంగ్ల సంవత్సరాది పురస్కరించుకొని బెంగళూరు–హొస్పేట్–బెంగళూరు మధ్య ప్రయాణించే (06243/06244)రైలు, యశ్వంతపూర్–కారటిగి–యశ్వంతపూర్ నడుమ ప్రయాణించే (16545/ 16546) రైళ్లకు ఒక సెకండ్ క్లాస్ స్లీపర్ కోచ్‌ను జతపరుస్తున్నట్లు తెలిపారు. హొస్పేట్ రైలుకు ఈ నెల 23 నుంచి జనవరి 4వ తేదీ వరకూ, కారటిగి రైలుకు ఈ నెల 23 నుంచి జనవరి 5వ తేదీ వరకూ ప్రత్యేక స్లీపర్ కోచ్ జత చేస్తామన్నారు.

కార్మికులు అంటే అలుసా..?

◆ మోసంగా సంతకాలు తీసుకుంటారా..! ◆ కార్పొరేషన్ అధికారుల తీరుపై సిఐటియు ఆగ్రహం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ కార్పొరేషన్‌లో మరోసారి అధికారులు ఒంటెత్తు పోకడలు బహిర్గతమయ్యాయి. సాక్షాత్తు మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ కోటేశ్వరరావు కమిషనర్లను కార్మిక సంఘాలతో చర్చించి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక కౌన్సిల్ హాలులో అదనపు కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రధాన కార్మిక సంఘమైన సిఐటియును ఈ సమావేశానికి ఆహ్వానించకుండా అధికారులు సమావేశం నిర్వహించారు. అవుట్‌సోర్సింగ్ కార్మిక సమస్యలపై నిర్వహించే సమావేశానికి కార్పొరేషన్‌లో ఉన్న రెగ్యులర్ పారిశుధ్య కార్మికులను సమావేశ హాల్లోకి పిలుచుకెళ్లారు. అక్కడ కార్మికులకు పనిముట్లు హెచ్‌ఆర్ఎ, సరెండర్ లీవు బకాయి వేతనాలు ముట్టినట్లుగా వారితో సంతకాలు తీసుకున్నట్టు కార్మిక సంఘం నేతలు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు కార్పొరేషన్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అప్పటికే సమావేశం ముగించుకుని వెళ్తున్న అధికారులను నాయకులు అడ్డుకున్నారు. కార్మికులతో బలవంతంగా సంతకాలు తీసుకున్న రిజిస్టర్‌ను చింపివేశారు. అధికారుల ఒంటెద్దు పోకడలు నశించాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఓ వైపు మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతుండగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించడంపై సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు కార్మిక సంఘం నేతలు ఎటిఎం.నాగరాజు, మల్లికార్జున, సంజీవ రాయుడు, తిరుమలేశు, ఎర్రిస్వామి, నల్లప్ప, ఓబుళపతి, ముత్తురాజు తదితరులు అధికారులు సమస్యల పరిష్కారంపై ప్రశ్నిస్తారన్న ఉద్దేశంతో సిఐటియు నాయకులను సమావేశానికి ఆహ్వానించలేదన్నారు. హెచ్‌ఆర్ఎ, సరెండర్ లీవు బకాయిలు, యూనిఫామ్, పనిముట్లు ముట్టినట్లుగా సంతకాలు తీసుకోవడం వెనుక అధికారుల ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. అనేక సమస్యలతో మున్సిపల్ ఇంజినీరింగ్ పారిశుధ్య కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, తక్షణం వాటి పరిష్కారంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

కార్పొరేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

ఎన్నికలపై బాలయ్య దృష్టి..!

◆ టిడిపి నేతలతో అంతర్గత సమావేశాలు

ప్రజాశక్తి-చిలమత్తూరు

సార్వత్రిక ఎన్నికలపై హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బాలకృష్ణ సాధారణంగా హిందూపురం నియోజకవర్గం పర్యటనకు వస్తే ఆ పార్టీ శ్రేణులు, మీడియాకు ముందస్తు సమాచారం అందుతుంది. తాజాగా శుక్రవారం నాడు ఆయన అకస్మికంగా నియోజకవర్గంకు వచ్చారు. చిలమత్తూరులోని ఓ ప్రయివేటు కేంద్రంలో నియోజకవర్గ నేతలతో పంచాయతీల వారీగా సమావేశాలు ఏర్పాటు చేశారు. దీంతో ఒక్కసారిగా నియోజకవర్గంలో రాజకీయ వేడి రాజుకుంది. కాగా చిలమత్తూరులో వైసిపి రాయలసీమ కన్వీనర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన మరో రెండురోజుల్లో ఉండనుంది. ఈ నేపథ్యంలో ముందస్తుగా బాలకృష్ణ టిడిపి నాయకులతో పంచాయతీల వారిగా సమీక్ష పెట్టడం ఎన్నికల ఎత్తుగడల్లో భాగంగానే తెలుస్తోంది. మంత్రి పెద్దిరెడ్డి పర్యటనలో వైసిపిలోకి టిడిపి నుంచి పెద్దఎత్తున వలసలు ఉంటాయని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ వారి పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, భవిష్యత్తుపై భరోసా కల్పించే చర్యలకు ఉపక్రమించారనే ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి నాయకులు తమ పార్టీలోకి వస్తారని వైసిపి భావిస్తుండగా వారి పార్టీకి చెందిన శెట్టిపల్లి పంచాయతీ నాయకుడు హనుమంతరెడ్డి టిడిపిలో చేరారు. ఇది ఒకింత వైసిపి గొంతులో వెలక్కాయపడినట్లు అయ్యింది. ఇక వైసిపిలోకి వెళ్లకుండా టిడిపి నేతలను ఆపడంలో బాలకృష్ణ సక్సస్ అయ్యారా.. లేదా..? అన్నది పెద్దిరెడ్డి పర్యటన సందర్భంగా తేలనుంది. ఏదిఏమైనా బాలకృష్ణ సమీక్ష పేరిట అంతర్గత సమావేశం పెట్టడం, మీడియాను కూడా అనుమతించకపోవడం రాజకీయ వ్యూహంలో భాగమనే భావన రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తం అవుతోంది.

అంగన్‌వాడీల ఆగ్రహజ్వాల

అనంతపురం శ్రీకంఠం సర్కిల్‌లో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఉధృతంగా సాగుతోంది. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఆగ్రహజ్వాలలను వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాటికి సమ్మె 11వ రోజుకు చేరుకుంది. ఆయా మండల కేంద్రాల్లో అంగన్‌వాడీలు రాస్తారోకో, భిక్షాటన, వంట వార్పు తదితర రూపాల్లో నిరసన తెలిపారు.

11వ రోజుకు సమ్మె
రాస్తారోకో, భిక్షాటన, వంటావార్పుతో నిరసన
సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆపం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం శిబిరానికి చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరి సమ్మెకు మాజీ మంత్రి పరిటాల సునీత మద్దతుగా హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీలు 11 రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గంగా ఉందన్నారు. రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగుల హక్కులను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తుంటే స్పందన లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ ప్రభుత్వం పరిష్కరించకపోతే మరో మూడు నెలల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాబోతోందని, అప్పుడు తమ అధినేత చంద్రబాబు నాయుడు ద్వారా న్యాయం చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, గోపాల్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు జయ భారతి, జమున, అరుణ, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె విరమించే ప్రసక్తే లేదని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ స్పష్టం చేశారు. సమ్మెలో భాగంగా అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి వారికి మద్దతు పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి వీడి చర్చలకు ఆహ్వానించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, లేనిచో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దార్థ్, కళ్యాణదుర్గం ప్రాజెక్టు లీడర్ మండల యూనియన్ అధ్యక్షురాలు తిప్పేరమ్మ, నాయకురాళ్లు సుజాత, అనిత, సంతోషమ్మ, త్రివేణి, ఎర్రమ్మ, వరలక్ష్మి, సుజాత, సత్యమ్మ, అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : మంత్రి ఉషశ్రీచరణ్‌కు అంగన్వాడీల సమస్యలపై అవగాహన లేదని, అధికారులు రాసిచ్చిన స్క్రిప్టును విలేకరుల సమావేశంలో చదివారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ విమర్శించారు. సమ్మెలో భాగంగా అంగన్వాడీలు పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించి, టి సర్కిల్‌లో రాస్తారోకో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మంత్రి ప్రవర్తన మార్చుకోకపోతే ప్రజలు గట్టిగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు శకుంతల, పాతక్క, వన్నూరమ్మ, రాధ, తులసి, లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ, సిద్దార్థ పాల్గొన్నారు.

రాయదుర్గం : ప్రధాన రహదారిపై రాస్తారోకో

శింగనమల: స్థానిక శ్రీరంగరాయలచెరువులో అంగన్వాడీ, మినీ అంగన్వాడీల కార్యకర్తలు, ఆయాలు జలదీక్ష చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షులు రవణమ్మ, సెక్టార్ లీడర్లు రత్నమ్మ, ప్రమీల, భారతి, నాగేశ్వరమ్మ, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, ఓబుళమ్మ, హరిప్రియ, మహాలక్ష్మి, శ్రీలక్ష్మి, రమాదేవి, సరస్వతి, ప్రశాంతి, లక్ష్మికాంతమ్మ, నాగమ్మ, రాజేశ్వరి పాల్గొన్నారు.

గుంతకల్లు : అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. వీరికి అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు తిమ్మప్ప, ఎస్‌కెఎం.బాషా, సూరి, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రేష్మా, గంగ, నాయకురాళ్లు నాగమణి, జూలీ, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ రాస్తారోకో చేపట్టారు. వీరికి ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎటిఎం నాగరాజు మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అవసరమైతే రిలే దీక్షలు, నిరవధిక దీక్షలకు సిద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లేష్, వి.నిర్మల, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, రైతు సంఘం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సి.రమేష్, సెక్టార్ నాయకురాళ్లు పార్వతి, గంగ, శారద, నాగరత్న, బావమ్మ, శోభ పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : అంగన్వాడీల సమ్మెకు మండల నాయకులు హరిగోపాల్ మద్దతు తెలిపారు. దీక్షలో ప్రాజెక్ట్ కార్యదర్శి మేరీ, సెక్టార్ నాయకులు రాధిక, రుద్రమ్మ, మెహ్రూన్, చంద్రకళ, మల్లమ్మ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు : అంగన్వాడీలు స్థానిక ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. వీరికి సిపిఎం మండల కన్వీనర్ శివశంకర్, ఎన్‌పిఆర్‌డి జిల్లా కార్యదర్శి రామయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, రైతు సంఘం మండల కార్యదర్శి రాము మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : అంగన్వాడీలు సమ్మెలో భాగంగా రాస్తారోకో నిర్వహించగా వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోయాయి. కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి కాత్యాయని, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర, సెక్టార్ లీడర్స్ విమల, సుజాత, సుభా షిని, గీత, వెంకటలక్ష్మి, లక్ష్మీదేవి, రత్నమ్మ, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్ పాల్గొన్నారు.

పామిడి : నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ స్థానిక ఎద్దులపల్లి రోడ్డు సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. అక్కడి నుంచి ర్యాలీగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరానికి చేరుకుని దీక్షను కొనసాగించారు. వీరికి ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సభ్యుడు అనిమిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ మద్దతు తెలిపారు. దీక్షలో అంగన్వాడీలు జయంతి, జెఎల్.నారాయణమ్మ, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

రాయదుర్గం : అంగన్వాడీ సిబ్బంది పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద అనంతపురం ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. పోలీసులు రాస్తారోకోను అడ్డుకునే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

పుట్లూరు : స్థానిక బస్టాండ్ సర్కిల్‌లో అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించారు. వీరికి వ్య.కా.సం జిల్లా అధ్యక్షులు ఎస్.సూరి మద్దతు తెలిపారు. దీక్షలో యూనియన్ లీడర్ జయలలిత, శశికళ, అనంతలక్ష్మి, రమాదేవి, మండల నాయకులు జి.వెంకటచౌదరి, బి.భాస్కర్‌రెడ్డి, టి.పెద్దయ్య, నాగభూష ణ, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : రాస్తారోకో చేపట్టిన అంగన్వాడీలు

తాడిపత్రి : సిఐటియు నాయకులు జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వీరి దీక్షలకు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి జెసి.అస్మిత్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకనే అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదన్నారు. సిఎం జగన్ అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

ఉరవకొండ : ఉరవకొండలో అంగన్వాడీలు రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్ అక్కడికి చేరుకొని అంగన్వాడీలతో మాట్లాడి ఆందోళనను విరమింపజేయించారు. వజ్రకరూరులో అంగన్వాడీలు వంటావార్పు చేపట్టగా సిపిఎం మండల కన్వీనర్లు మధుసూదన్, విరుపాక్షి, జిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు జిల్లా కార్యదర్శి రమాదేవి, రంగారెడ్డి, సిపిఐ నాయకులు చెన్నురాయుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బెంజిమెన్, యూనియన్ నాయకురాళ్లు విజయ, అరుణ, కాంతమ్మ, దుర్గాదేవి, శ్వేత, సరోజమ్మ, రామాంజనమ్మ, సువర్ణమ్మ, కృష్ణవేణి, మంజుల, నాగవేణి, లోకమ్మ, శివశ్రీ, రంగమ్మ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. విడపనకల్లులో రాస్తారోకో చేపట్టారు. అనంతరం పెద్ద కొట్టాలపల్లి సెక్టార్ పరిధిలోని వేల్పుమడుగు గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా క్యాన్సర్‌తో బాధపడుతుండగా వర్కర్లు ఆయాలు కలిసి రూ. 9,300 అందజేశారు.

పెద్దవడుగూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి దస్తగిరి, యూనియన్ నాయకురాళ్లు నాగరాణి, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

వజ్రకరూరు : రోడ్డుపైనే వంటా వార్పు

ఆత్మకూరు : ప్రధాన కూడలిలో మానవహారం

బ్రహ్మసముద్రం : మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్

పెద్దవడుగూరు : రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలు

తాడిపత్రి : దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

విడపనకల్లు : రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలు

ఎస్ఎస్ఎ ఉద్యోగుల నిరసనహోరు..!

3వ రోజు కొనసాగిన సమ్మె.. మూతికి నల్లరిబ్బన్ కట్టుకుని నిరసన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు నిరసన హోరును కొనసాగిస్తున్నారు. సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో ఉద్యోగులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. శుక్రవారం నాడు సమ్మె మూడో రోజు సందర్భంగా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు కళ్లకు గంతలు కట్టుకుని, ప్లకార్డులు చేతపట్టి నిరసన తెలిపారు. వీరి సమ్మెకు పలువురు మద్దతు తెలుపుతున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత సమ్మె శిబిరం వద్దకు చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. హెచ్ఆర్ అమలు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని ఆందోళనలు చేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులకు తాము అండగా నిలుస్తామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎ కాంట్రాక్ట్ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో మూతికి నల్లరిబ్బన్ కట్టుకుని నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

కరువు సహాయక చర్యలు చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు సచివాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ, కౌలు రైతులకు పంట నష్ట పరిహారం, ఉపాధి పని దినాల పెంపు, రోజు కూలి రూ. 600, తదితర డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు. సాగులో ఉన్న మిరప, తదితర పంటలు చేతికందే వరకూ హెచ్ఎల్‌సి, హంద్రీ నీవా కాలువలకు నీరివ్వాలని కోరారు. వేరుశనగ, కంది పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు, మిరపకు రూ. లక్ష పరిహారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం కార్యదర్శి జి.వెంకటచౌదరి, వ్య.కా.సం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, మండల అధ్యక్షుడు టి.పెద్దయ్య. కార్యదర్శి బి.భాస్కర్‌రెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి కె.నాగభూషణ్ పాల్గొన్నారు.

సచివాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ ఆవిష్కరిస్తున్న

ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాయదుర్గం

డి.హీరేహాల్ ఎంఆర్‌సి భవనంలో శుక్రవారం యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జి.రామాంజనేయులు అధ్యక్షతన పదో తరగతి మోడల్ పేపర్స్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒలు లక్ష్మన్న, షానోవర్‌బాషా, డి.హీరేహాల్ హైస్కూల్ హెచంఎం రామాంజనమ్మ హాజరయ్యారు. మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిష్ణాతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఈ మోడల్ పేపర్స్‌ను తయారు చేశారన్నారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి ఇవి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు టి.హనుమంతప్ప, కోశాధికారి వన్నూరప్ప, సహాధ్యక్షులు రామచంద్రప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకోబరావు, నాగరాజు, లోకాభిరాముడు, నాగలింగయ్య, సునీత, జయశ్రీ, శాంతకుమారి, కేదారేశ్వరి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిమాండ్స్ డే బ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసీ ఉద్యోగులు

రాయదుర్గం : పట్టణంలోని ఆర్టీసీ డిపోనకు చెందిన కార్మికులు శుక్రవారం విధి నిర్వహణలో భాగంగా డిమాండ్స్ డే బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

బి.పప్పూరు వైద్యురాలిగా హాజీర

డాక్టర్ హాజీర

నార్పల : మండల పరిధిలోని బి.పప్పూరు ప్రాథమిక వైద్యశాల రెండో వైద్యురాలిగా హాజీర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మొదటి వైద్యుడిగా ఉన్న డాక్టర్ రవిశంకర్ ఉద్యోగోన్నతిపై వెళ్లడంతో ఆయన స్థానంలో డాక్టర్ మహేంద్ర వచ్చారు. డాక్టర్ హాజీర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. హాజీరకు వైద్య సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

కణేకల్లు : స్థానిక చిక్కణ్ణేశ్వర కళ్యాణ మండపంలో ఈ నెల 28వ తేదీ నిర్వహిస్తున్న జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు సి.పెద్దన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మహాసభల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తారని హెచ్చరించారు. కామ్రేడ్ తిమ్మారెడ్డి భవన్ ఆవరణలో జిల్లా రైతు కూలీ సంఘం మహాసభలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు కూలీ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా నాయకులు ఓబులేసు సురేష్ హనుమంతు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

శింగనమల : మండల పరిధిలోని ఈస్ట్ నరసాపురం గ్రామంలో శుక్రవారం భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సాగులో భూసార పరీక్ష రైతులకు ఎంతో ఉపయోగకరమని బద్వేల్ ఎస్‌బివిఆర్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు తెలిపారు. 3 మాసాల శిక్షణలో భాగంగా విద్యార్థులు రైతులతో కలిఇ వ్యవసాయ సాగులో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటుచేసి భూసార పరీక్షలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేషనల్ అండర్ -14 ఆర్చరీలో ప్రజ్వల్ సత్తా

బుక్కరాయసముద్రం : జంతలూరు ఎపి స్పెషల్ పోలీస్ 14వ బెటాలియన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆర్మర్ ఆనంద్ కొడుకు ప్రజ్వల్ నేషనల్ లెవెల్ అండర్-14 ఆర్చరీలో 2 గోల్డ్ మెడల్, 1 సిల్వర్ మెడల్ సాధించాడు. దీంతో కర్నూల్ రేంజ్ ఎపిఎస్పీ డిఐజి సిఎచ్ వెంకటేశ్వర్లు, కమాండెంట్ ఆర్.గంగాధర్ రావు ప్రజ్వల్‌ను అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప, డీఎస్పీలు రమణమూర్తి, దామోదర్, అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య పాల్గొన్నారు.

ప్రజ్వల్‌ను సత్కరిస్తున్న డిఐజి వెంకటేశ్వర్లు, తదితరులు

26 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-తాడిపత్రి

సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 26వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామని స్పష్టం చేస్తూ శుక్రవారం మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కమిషనర్ రవికి తెలిపారు. ఇదే విషయమై కమిషనర్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. స్థానికంగా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు చొరవ చూపుతానన్నారు. దీంతో కార్మికులు వారి డిమాండ్లను తెలిపారు. సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, అధ్యక్ష, ఉపాధ్యక్షులు జుబేర్ మహబూబ్ బాషా, జిపి ప్రసాద్, పారిశుధ్య విభాగం అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, ఇంజినీర్ సెక్షన్ కమిటీ మెంబర్లు, కార్మికులు, ఆఫీస్ సిబ్బంది, కంప్యూటర్లు ఆపరేటర్లు, అటెండర్లు, పార్కింగ్‌లో పనిచేసే మహిళలు, యుజిడి కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ రవికి సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఆర్‌డి ఆరా

అనంతపురం కార్పొరేషన్ : ఈ నెల 26వ తేదీ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె చేపడుతున్న క్రమంలో శుక్రవారం మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ మూర్తి తన ఛాంబర్‌లో జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల్లో కార్మిక సమస్యలపై సమాచారం సేకరించారు. సిఐటి యు జిల్లా నాయకులు ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ కార్మికుల ఏ సమస్యనూ పరిష్కారం చేయ కుండా పెండింగ్‌లో ఉంచటంతో విధి లేని పరిస్థితిలో నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్టు ఆర్‌డి మూర్తికి వివరించారు. మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ మున్సిపాలిటీల్లో కార్మిక సంఘాలతో చర్చించి సమస్యలు తెలుసుకుని డిఎంఎస్ పంపుతున్నట్లు తెలిపారు. వారి సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆర్‌డి తెలిపారు.

కార్మికుల సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ ఆర్‌డి మూర్తి

నేడు బైక్ ర్యాలీ

ఈ నెల 26వ తేదీ నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ఆయా మున్సిపాలిటీల్లో ఉదయం 9:30 గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించాలని మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు ఎటిఎం నాగరాజు, క.నాగభూషణం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

ఎంపిలపై సస్పెన్షన్ ఎత్తివేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంతకల్లు

పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపిలపై వేసిన సస్పెండ్‌ను ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేనివిధంగా 146 మంది ఎంపిలను సస్పెండ్ చేసిన చరిత్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్లమెంటులో దాడిపై చర్చకు ప్రతిపక్ష ఎంపిలు డిమాండ్ చేస్తే సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఇది బిజెపి నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు మారుతిప్రసాద్, పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్లా, బి.ఓబులేసు, సురేంద్రబాబు, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ చొక్కా సునీల్ కుమార్, నాయకులు సూరి, ఖాదర్, ఆటో మల్లికార్జున, రాము తదితరులు పాల్గొన్నారు.

ఎంపిలపై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ నినాదాలు చేస్తున్న సిపిఎం నాయకులు

చెరువులు నింపి రైతులను ఆదుకోండి : టిడిపి

బెలుగుప్ప : చెరువులను నీటితో నింపి రైతులను ఆదుకోవాలని టిడిపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మండల కన్వీనర్ ప్రసాద్, నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, తిమ్మప్ప, రాధాకృష్ణ, రామ్మోహన్‌చౌదరి, విజయ్ మాట్లాడారు. వైసిపి నాయకులు మాంగోటి చెరువుకు పూర్తిస్థాయిలో నీళ్లు ఇచ్చి మాట్లాడాలన్నారు. సిఎం జగన్ మొండి వైఖరి వీడి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం టిడిపి నాయకులు అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి మద్దతు పలికారు. కార్యక్రమంలో త్రివేదినాయుడు, ఆర్కే వెంకటేష్, వీరాంజనేయులు, సుబ్బన్న, వడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఎస్ఐ ఉద్యోగం సాధించిన రాజకుళ్లాయప్పను అభినందిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

యువకునికి ఎస్ఐ ఉద్యోగం
ఎమ్మెల్యే అభినందన

బుక్కరాయసముద్రం : ఎస్ఐగా ఎంపికైన మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన బయగాళ్ల రాజకుళ్లాయప్పను శుక్రవారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అనంతపురం నగరం లోని తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. చిత్తశుద్ధితో విధులు నిర్వహించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవా లని సూచించారు. రాజకుళ్లాయప్ప మాట్లాడుతూ తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన తల్లిదండ్రులు, ఆర్థికసాయం అందించిన ఆర్‌డిటి, గ్రామస్తులకు రుణపడి ఉంటానన్నారు. కార్యక్రమంలో ఎ.శ్రీరాములు, బి.కుళ్లాయప్ప, అగ్రహారం నారాయణ, బి.రాజు, నరసింహులు పాల్గొన్నారు.

'డయల్ యువర్ ఆర్ఎం'కు 16 ఫిర్యాదులు


ఆర్ఎం సుమంత్

అనంతపురం : నగరంలోని ఆర్ఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'డయల్ యువర్ ఆర్ఎం'కు 16 వినతులు అందాయి. రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని సమస్యలు విని త్వరితగతిన వాటిని పరిశీలించి పరిష్కరిస్తామ ని తెలిపారు. వాటిలో అనంతపురం, తాడిపత్రి బస్సులు తాడిపత్రిలో కరెంటు ఆఫీసు దగ్గర నిలిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి 8 గంటలకు కళ్యాణదుర్గం నుంచి అనంతపురం బస్సు సర్వీసు నడుపుతామన్నారు. అలాగే పలు విషయాలను పరిశీలిస్తామని తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

గుత్తి : పట్టణంలోని ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలయ్యాయి. గుత్తి ఆర్ఎస్ కు చెందిన శ్యాముల్ ప్రతాప్, జలజాక్షి దంపతులు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వారు ద్విచక్రవాహనంపై గుత్తికి వస్తుండగా రహదారిపై ఓ మహిళ అడ్డు రాగా ఆమెను తప్పించబోయి అదుపుతప్పి కింద పడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణంలోని జయలక్ష్మి పెట్రోల్ బంక్ ఎదురుగా 44వ జాతీయ రహదారిపై జరిడిని రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. పామిడికి చెందిన సురేష్, స్నేహితుడితో కలిసి ద్విచక్ర వాహనంపై గుత్తికి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో తీవంగా గాయపడ్డారు. వీరిని ప్రభుత్వాసుపత్రి తరలించారు. వైద్యుల సూచన మేరకు సురేష్‌ను అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా గణిత దినోత్సవం

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్‌కు నివాళి

గుత్తి : విజేతలకు బహుమతి అందజేస్తున్న గేట్స్ యాజమాన్యం

ప్రజాశక్తి-గుత్తి

పట్టణ శివారులోని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గేట్స్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా సీనియర్ ఇంట ర్, పదో తరగతి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ టాలెంట్ పోటీలు నిర్వహించారు. అందులో విజేతలకు శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి (గణిత దినోత్సవం) సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన సి.సుస్మిత(సత్యసాయి కళాశాల, అనంతపురం)కు రూ.40 వేలు విలువ చేసే లెనోవా ల్యాప్ ట్యాప్, ద్వితీయ బహుమతి ఈ.సాయితేజశ్రీ(మహాత్మా జూనియర్ కళాశాల, గుత్తి)కి రూ. 18 వేల విలువ చేసే ట్యాబ్, తృతీయ బహుమతి ఎం.యష్మిత (నలంద కళాశాల, అనంత పురం)కు స్మార్ట్ వాచ్‌ను యాజమాన్యం అందజేసింది. పదో తరగతి విద్యార్థుల్లో వరుసగా మొదటి 3 స్థానాల్లో నిలిచిన వి.త్రిష(వివేకానంద హైస్కూల్, గుత్తి), కె.శ్రావణి(మోడల్ స్కూల్, పామిడి), ఆర్. సాయిసుమన(మోడల్ స్కూల్, గుత్తి)లకు ముఖ్య అతిథులు అనంతపురం ఆర్ట్స్ కళాశాల గణిత విభాగా ధిపతి డాక్టర్ ఎం.నాగ శశికళ, ప్రభుత్వ కళాశాల అధ్యాపకురాలు రాధిక బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వికె.పద్మావతమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ సురయ, అధ్యాపకులు పాల్గొన్నారు.

తాడిపత్రి : ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని శ్రీవాణి స్మార్ట్ స్కూల్‌లో మ్యాథ్స్ ఎక్స్పో పేరిట గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ ఎం.గంగాధర్, కరస్పాండెంట్ ఎం.కార్తీక్, ఇస్మాయిల్, రవికుమార్ ఆధునిక ప్రపంచంలో గణితం ప్రాధాన్యతను వివరించారు. మ్యాథ్స్ ఎక్స్పోలో విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

శింగనమల : మండల పరిధిలోని నేషనల్ హైవే(అనంతపురం-గుత్తి)లో ఉన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల సిఇఒ ప్రతాప్‌రెడ్డి, జిఎం రామసుబ్బారెడ్డి, ఎజిఎం శంకర్ నారాయణ హాజరై విద్యార్థులకు గణితం ప్రాముఖ్య తను వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత ప్రాజెక్టు నమూనాలు చూపరులను ఆకట్టుకున్నా యి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాను, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : స్థానిక మౌర్య హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. విద్యాసంస్థల అధినేత ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో ఎన్నో నూతన ఆవిష్కరణలు చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. విద్యార్థులు గణిత శాస్త్రంలోని వివిధ అంశాలపై అవగాహన కల్పించేలా పలు రకాల ప్రాజెక్ట్స్‌ను ప్రదర్శించారు.

పుట్లూరు : ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా స్థానిక రాయలసీమ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ రమేష్‌రెడ్డి గణిత శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

రాయదుర్గం : గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని భావన ఆంగ్ల మాధ్యమిక పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప హాజరై శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ప్రాజెక్టుల ప్రదర్శనలను పరిశీలించారు.

గుత్తి : మండల పరిధిలోని రజాపురం బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో ఎంఇఒ బి.రవినాయక్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన గణిత ఎగ్జిబిషన్‌ను పరిశీలించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బేతాపల్లి పాఠశాలలో హెచ్‌ఎం మహాలక్ష్మి ఆధ్వర్యంలో గణిత దినోత్సవం నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు ఓబుళపతి, సులోచన, సాధన, శివప్రసాద్, నరేంద్రగౌడ, నిరుపమ, రామకృష్ణయ్య, మాదన్న పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణంలోని పెన్షనర్ల భవన్‌లో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస

తాడిపత్రి : శ్రీవాణి స్మార్ట్ స్కూల్‌లో గణిత నమూనాల ప్రదర్శన

రామానుజన్ చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కె.అబూబకర్, కార్యదర్శి రామ్మోహన్, అదనపు కార్యదర్శి జన్నే కుళ్లాయిబాబు, కోశాధికారి ఫకృద్దీన్, పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : జీవితంలో గణితం ఎంతో కీలకమైందని ఇందులో ప్రతి విద్యార్థి పట్టుసాధించాలని కెజిబివి ప్రిన్సిపల్ ఉష తెలిపారు. గణితశాస్త్ర దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు రామాంజనమ్మ, శోభారాణి పాల్గొన్నారు.

బెళుగుప్ప : స్థానిక సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎఇఒ-2 హరికృష్ణ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు హాజరై గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 'మ్యాథ్స క్లబ్'లో భాగంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయు లు సంధ్య, శైలజ, రషీదాబేగం, గౌతమి, నాగమణి, భారతి, అఖిలాభాను, ఎర్రిస్వామి, శైలజ, రోజా, నిత్యప్రకాష్ పాల్గొన్నారు.

ఉరవకొండ : పట్టణంలోని ఎవిఆర్ పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని ప్రిన్సిపల్ విక్రమ్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత నమూనాలు ఆకట్టుకున్నాయి.

పుట్లూరు : శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి గణిత దినోత్సవం నిర్వహిస్తున్న విద్యార్థులు

అనంతపురం : జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకుని నగరంలోని సంగమేశ్ నగర్, గుత్తి రోడ్డులోని మాంటిస్సోరి పాఠశాలల్లో ఒడిసి (ఎ జర్నీ ఫ్రం అబాకస్ టూ అల్గారిథమ్స్) ప్రదర్శన నిర్వహించారు. దైనందిన జీవితంలో గణిత శాస్త్రం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సి.సుర్యనారాయణరెడ్డి, కార్యదర్శి మాధవి, ప్రిన్సిపల్ పద్మావతి, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో..

నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ శివశంకర్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు గణితం ఆవశ్యకతను వివరించారు.

సాయి విజ్ఞాన్ పాఠశాలలో..

నగరంలోని ప్యానిక్ రోడ్డులో ఉన్న సాయి వన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు కరుణాకర్‌బాలు, శ్రీనివాసులు, హెచ్‌ఎం లాలీరామ్ పాల్గొన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

శ్రీ చైతన్య పాఠశాలలో..

నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలను ఎజిఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలను తిలకించి ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, డీన్‌లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, మహేష్, కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జులు నీరజ, భారతి, తేజస్విని, ఎఒ గోపాల్, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాలలో..

శ్రీచైతన్య పాఠశాలలో..

శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ..

బెళుగుప్ప పాఠశాలలో ..

ఎకరాకు రూ. లక్ష పరిహారం ఇవ్వాలి

పెద్దవడుగూరు : మండలంలో హెచ్ఎల్‌సి ఆయకట్టు కింద నీరందక ఎండిపోతున్న మిరప పంటను శుక్రవారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం సాగునీరు ఇచ్చి పంటలనైనా కాపాడాలి లేకపోతే ఎకరాకు రూ. లక్ష పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పత్తి, మిరప పంటలను కాపాడుకోవడానికి నెల రోజుల్లేనే 200 బోర్లుకు పైగా వేశారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దస్తగిరి, మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డియాదవ్, రైతులు పోతులయ్య, శంకర్, భాస్కర్‌రెడ్డి, విశ్వనాథ్, కుళ్లాయప్ప, సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవికి నివాళి

ఉరవకొండ : శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ వై.శివరామరెడ్డి సతీమణి ఉమాదేవి వైకుంఠ సమారాధన కార్యక్రమం శుక్రవారం ఆయన స్వగ్రామం కొనకొండ్లలో నిర్వహించారు. శివరామరెడ్డి, ఆయన కుమారుడు భీమరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమాదేవి చిత్రపటానికి పలువురు ప్రముఖులు పూలమాలలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమాదేవి వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న శివరామరెడ్డి, భీమరెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, తదితరులు

గౌరవ వందనం స్వీకరిస్తున్న జడ్పి ఛైర్మన్ గిరిజమ్మ

'శ్రీచైతన్య'లో ఘనంగా స్పోర్ట్స్ డే

అనంతపురం : నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎజిఎం సుబ్బారెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆట పాటలతో బాల్యం సాగించాలన్నారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే క్రమశిక్షణ, క్రీడలు, వ్యాయామం ఎంతో ముఖ్యమన్నారు. అనంతరం ఒలింపిక్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమీనాఖాన్, సిబిఎస్ఇ ప్రిన్సిపల్ ఇర్షాద్, వైస్ ప్రిన్సిపల్ షమీనా, అకడమిక్ కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ సత్యనారాయణ, చంద్రమోహన్, విజయ్, పాల్గొన్నారు.

రైతులను ఆదుకోండి

పామిడి : రైతులను ఆదుకోవాలని రైతు సంఘం పార్లమెంట్ అధ్యక్షుడు ఎంహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం పట్టణంలోని తన నివాసంలో టిడిపి శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని కావున సాగు నీరు అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జింకల రామకృష్ణ, గౌస్‌పీరా, వైయు.రామాంజనేయులు, బొమ్మ మోహన్‌కృష్ణ, శివశంకర్, మహమ్మద్‌రఫీ, చంద్రశేఖర్ రెడ్డి, వెల్డింగ్ బాబా, బాషా, ఖాదర్, సంతోష్, శ్రీనివాసులు, డ్రైవర్ బాబు, రాజేంద్ర, చీమల రాము, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలకు ఎంపిక

పెద్దవడుగూరు : చెకుముకి టాలెంట్ పరీక్షల్లో స్థానిక కెజిబివి విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వెన్నెల, జయశ్రీ, శృతి ఎంపిక పట్ల ఎస్ఒ ఉష, ఉపాధ్యాయురాళ్లు హర్షం వ్యక్తంచేశారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని సుబ్బరాజ్ అపార్ట్‌మెంట్‌పై ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గణేష్ కూడలి నందు సుబ్బరాజు అపార్ట్‌మెంట్ అక్రమంగా నిర్మించి అమ్మినట్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయగా విజిలెన్స్ అధికారులు సిఐ రామారావు, హెడ్ కానిస్టేబుల్ మారన్న, డిఇ యోగేష్ బాబు ఈ తనిఖీలు చేపట్టారు.